05-04-2004

ఆర్‌బిఐ/2004/136

డిసిఎమ్/ఆర్ఎమ్ఎమ్‌టి) నెం.1181/11/37.01/2003-04

అన్ని ప్రభుత్వ ప్రయివేట్ రంగ బ్యాంకుల

ఛైర్మన్ మరియ మేనేజింగ్ డైరెక్టర్‌లకు

ఆర్యా!

**నాణేల అంగీకారం**

9-10-2003 నాటి (డిసిఎమ్(ఆర్ఎమ్ఎమ్‌టి) నెం.404/ 11.37.01/2003-04)లేఖలో మిమ్మల్ని మీ శాఖలవారిని చలమనిలోవున్న అన్ని నాణేలను అంగీకరించమని, ప్రజలకు ఏ పరిమితి విధించరాదని కోరాం. కాని బ్యాంకు శాఖలు నాణేలు అంగీకరించడంలేదని మాకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఫిర్యాదులు ఇంకా అందుతున్నాయి. ఈ అనంగీకారం దుకాణాదార్లు, చిన్నవ్యాపార్లు, మొ॥వారు తిరస్కరించేందుకు దారితీస్తోంది. సరుకుల, సేవల చెల్లింపుకు నాణేలను స్వీకరించక పోవడం ద్వారా ప్రజలు పెద్ద ఎత్తున ఇబ్బందికి గురవుతున్నారు. నాణేలను అంగీకరించడంలో కనిపించే తిరస్కారం తరచూ వినియోగదారులకు దుకాణాదార్లకు మధ్య తగాదాలకు దారితీస్తోంది. ఇరుపక్షాలలో ప్రత్యేకించి చెల్లింపు / వాపస్ చిన్న నాణేలతో జరపాలన్నప్పుడు ఈ పరిస్థితి ఎదురవుతోంది. కాబట్టి మళ్ళీ ఒకసారి మీరు మీ శాఖలకు తక్షణమే చలమనిలోవున్న ఉన్న నాణేలను అంగీకరించమని, ఖాతాలలో డిపాజిట్లుగా మరియు కౌంటర్లలో వినిమయంగా ఇచ్చినప్పుడు తీసుకోమని తెలపండి.

2. ఇదివరలో సూచించినట్లుగా  చిన్న అంకెల నాణేలను తూకంతో తీసుకోవడం మంచిది. అయితే వంద నాణేలున్న పాలిథిన్ సంచులను అంగీకరించడం వినియోగదార్లకు, క్యాషియర్లకు అనువుగా ఉంటుంది. ఆ నాణేలను సంచుల్లో అట్లానే కౌంటర్లో దగ్గర ఉంచి తిరిగి వినియోగదార్లకు ఇవ్వవచ్చు. ప్రజలకు సమాచారాన్ని శాఖవెలుపల, బయట  ప్రముఖంగా కనిపించేలా ప్రదర్శించాలి. అల్యూమినియం 5,10,20 పైసల నాణేలు, అల్యూమినియం కంచు 10పైసలు, స్టెయిన్‌లెస్ స్టీల్ 10పైసలు,  క్యూప్రోనికెల్ 25, 50 పైసలు మరియు ఒక రూపాయి నాణేలను వెనక్కు తీసుకొన్నప్పుడు టంకశాలలకు పంపేయాలి. ఈ నాణేలను ప్రత్యేకంగా లోహాల వారీగా వంద నాణేలకో సంచీని ఏర్పరచమని వినియోగదార్లను కోరాలి, అంతేకాని

బలవంతం చేయకూడదు. ఇటువంటి ఏర్పాట్లనే ప్రస్తుత 25, 50 పైసల నాణేల విషయంలో రూపాయి  స్టెయిన్లెస్ స్టీల్, రెండు అయిదు రూపాయిల క్యూప్రొనికెల్ నాణేల విషయంలోనూ పాటించాలి. బరువులో అధిక తేడాలుంటే లెక్కించే యంత్రాలను ఉపయోగించాలి.

3. శాఖల్లో నిల్వ సమస్యను ఎదుర్కోవడానికి, ముందుగాతెలిపి 5, 10, 20 పైసల అల్యూమినియం నాణేలు 10 పైసల అల్యూమినియమ్ కంచునాణేలు, 10 పైసల స్టెయిన్లెస్ స్టీల్ నాణేలు, 25, 50 పైసలు, రూపాయి క్రూప్రోనికెల్ నాణేలను మీ బ్యాంకు యొక్క కరెన్సీ చెస్టు/చిన్న నాణేల డిపో శాఖల ద్వారా (లేదా లింక్ కరెన్సీ చెస్టు ఇతర బ్యాంకుల చిన్న నాణేల డిపో శాఖల ద్వారా) ప్రస్తుతం అమలులోఉన్న విధానం ప్రకారం - ముంబయి/ కలకత్తా/హైదరాబాదులలోఉన్న భారత ప్రభుత్వ టంకశాలలకు పంపాలి. 25, 50 పైసలు మరియు ఒక రూపాయి స్టెయిన్లెస్‌స్టీలు నాణేలు అలాగే 2, 5 రూపాయల కూప్రోనికెల్ నాణేలు మాత్రం తిరిగి చెలామణీలో ఉంచాలి. వీటి నిల్వ సామర్థ్యాన్ని మించిపోయినప్పుడు కరెన్సీ చెస్టు/చిన్న నాణేల డిపోలలో డిమాండ్‌ను బట్టి సర్కిల్‌లోని రిజర్వు బ్యాంకు, జారీ విభాగాన్ని రెమిటెన్స్ ఆర్డర్ కోరకు సంప్రదించాలి.

4. ప్రాంతీయ మేనేజర్లు / జోనల్ మేనేజర్లు శాఖలను ఆకస్మిక తనిఖీచేసి, ప్రధాన కార్యాలయానికి అనువర్తన స్థితి తెలపాలి. ప్రధాన కార్యాలయాల్లో నివేదికలు సమీక్షించి అవసరమైన పక్షంలో పునరుద్ధరణ చర్య తీసుకోవాలి.

5. ఈ విషయంలో అనువర్తన పాటించకపోతే, ఆర్‌బిఐ జారీచేసిన సూచనల ఉల్లంఘనగా భావిస్తారు.

దయచేసి ఈ ప్రతి అందిందని తెలియపరుస్తూ, ఈ విషయంలో తీసుకొన్న చర్యలు తెలయచేయండి.

మీ విధేయుడు

(పి.కె.బిస్వాస్)

ఎక్సిక్యూటివ్  డైరెక్టర్

---

ఇఎన్‌డిటి డిసిఎమ్ (ఆర్ఎమ్ఎమ్‌టి) 11.37.01/2003-04 ప్రతి సమాచారంకోసం

అందించడం జరిగింది.

(i) ఆర్‌డి/సిజిఎమ్/జిఎమ్(ఓఇన్‌సి) ఆర్‌బిఐ అహ్మదాబాదు/బెంగుళూరు/ భూపాల్/ భువనేశ్వర్/ చండీగడ్/చెన్నై/గౌహతి/ హైదరాబాదు/జైపూర్ / జమ్ము/ కాన్పూర్/ కోచి/కోల్‌కత్తా/ లక్నో / ముంబయ్ / బేలాపూర్, నవీ ముంబయ్ / నాగపూర్ / న్యూఢిల్లీ / పాట్నా / తిరువనంతపురం. వీరు పాలితిలీన్ సంచులను అందుబాటులో ఉండెటట్లుగాచూస్తూ నాణేలను ఆ సంచులలో ఈ మాస్టర్ సర్క్యులర్ (గస్తీ పత్రం)లోని పేరా 2 లో సూచించినట్లుగా అంగీకరించాలి. తగిన పత్రికా సమాచారం ద్వారా కార్యాలయంలో, బ్యాంకు శాఖల్లో (తన సర్కిల్లోని) తీసుకొనే విషయం తెలపాలి. ఇదే విషయాన్ని శాఖలోపల, బయట ప్రకటన ద్వారా ప్రకటించాలి. అన్ని బ్యాంకు శాఖల సర్కిల్ లో ఉన్న వారి అనువర్తనను జారీ విభాగం ద్వారా తెలుసుకోవాలి. తన కార్యాలయాల్లో ఏ నిబంధన లేకుండా నాణేలు అంగీరించేట్టు, నాణేలు అందించే వారినుంచి ఏ ఫిర్యాదు లేకుండా చూసుకోవాలి.

(ii) సిజిఎమ్, తనిఖీ విభాగం, ఆర్‌బిఐ, కేంద్ర కార్యాలయం, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (తూర్పు) ముంబయ్-400 051

(iii) ప్రిన్సిపాల్ ,ఆర్‌బిఐ స్టాఫ్ కాలేజ్, 359, అన్నాసాలై, తేనాంపేట, చెన్నై- 600 018.

(iv) ప్రిన్సిపాల్, బ్యాంకర్స్ శిక్షణ కళాశాల, వీర్‌సావర్కార్ మార్గ్, దాదర్, ముంబయ్ 400 028.

(v) ప్రిన్సిపాల్, వ్యవసాయ బ్యాంకింగ్ కళాశాల, గణేశ్‌ఖండ్ రోడ్, పూనె - 411 016.

**(వి.ఆర్.గయక్వాడ్)**

చీఫ్ జనరల్ మేనేజర్